



శ్రీను ఇంటికొచ్చేసరికి ఇంట్లో ఎవరూ లేరు. ఇంటికి తాళం వేసి ఉన్నది. అయ్యి పొలం వెళ్లుంటాడు. అమ్మ కూలికి వెళ్లుంటుంది అనుకున్నాడు.

చావడిలో గేదొకటి పడుకుంటూ లేస్తూ ఉంది. వసారాలో కెక్కురిస్తూ తిరుగుతున్న కోళ్లను అదిలించి, ఎండు మేత గుప్పెడు గేదముందు వేసి వచ్చాడు. బాగా ఆకలవుతున్నది.

# మట్టిగడ్డ

కల్లం సుందరరామిరెడ్డి

కుక్కి మంచం ఒకటి వాల్చుకున్నాడు. కాసేపటిలో నిద్రలోకి జారుకున్నాడు.

"ఎప్పుడొచ్చావురా? అన్నం తిన్నావా? తాళంచెవులు దూలం పక్కనున్న గూట్లో ఉన్నాయి. తీసుకుని తినకపోయావా?" అంటున్న తల్లిగొంతు విని మేల్కొన్నాడు. గడ్డిమూట కింద పడవేసి తాళం తీసి లోనికెళ్లింది తల్లి.

మంచంమీద నుండి లేస్తూ, శ్రీను "ఇందాకే వచ్చానమ్మా! బండి బాగా లేటయింది!" అన్నాడు.

"ఇయ్యాల కూలికెల్లలా. గేదె ఈనేటట్లుంటే నాలుగు గడ్డిపరకలన్నా తెద్దామని పొలానికెల్లాను. గేదెకి కుడితి పెట్టొచ్చి నీకు అన్నం పెడతా. కాళ్లు కడుక్కో!" అంటూ గేదెవైపు వెళ్లింది తల్లి మంగమ్మ. అంతలో శ్రీను కాళ్లు కడుక్కుని ఇంట్లోకి వెళ్లాడు. శ్రీనుకి అన్నం పెడుతూ, "ఇయ్యాల కూరేమీ వండలా. మీ అయ్య చద్దన్నం తిని పొలం వెళ్లాడు. ఉత్త పచ్చడే ... ఈ పూటకి సర్దుకో. సాయంత్రం ఏదన్నా కూర చేత్తా!" అంది తల్లి.

శ్రీను అడిగాడు "అయ్య ... పొలమంటే కూలికెళ్లాడా? బంజరు భూమికా?" అని.

"అయ్యో నా రాత! కూలికెళితే నీకు పచ్చడి మెతుకుల కర్మేంది? బంజరు భూమికే పచ్చాడు!"

"సాగులోనికి రాని బంజరు భూమితో అయ్యకెందుకమ్మా కష్టాలు?"

"నేను చెబితే విని సత్తేగా! రెటమతపోళ్లకి ఎందాకా చెపుతాం! ఇంట్లో ఇటు పుల్ల తీసి అటు పెట్టడు! చీకటి ముఖాన బోయి సాయంత్రానికొస్తాడు. ఎప్పుడూ ఆ బంజరు భూమి సోపే!"

"మరి ఇల్లెలా గడుస్తుంది?"

"నేనున్నాగా గానుగ చాకిరి చేయటానికి! గేదె ఇయ్యాలో రేపో అన్నట్లుంటే నేను కూడా కూలికెళ్లటంలా. ఇంట్లో తిరుగమోతకు కూడా నూనెబొట్టు లేదు. బడ్డీ కొట్లో బాకీ అట్లానే ఉంది!" అంది.

శ్రీను అన్నం తినటం పూర్తయింది.

"ఆ కోళ్లకి నాలుగు గింజ లిదిలించు!" అని తల్లి అంటే శ్రీను ఇంట్లో ఉన్న నూకలను తెచ్చి కోళ్లకిదిలిస్తూ, "అమ్మా! కోళ్లు నాలుగే ఉన్నాయేంటే?" అన్నాడు ఆశ్చర్యంగా.

ఇల్లూడుస్తూ తల్లి "ఏం చేద్దాం మన ఖర్మ! మొన్న వానలకి గత్తరొచ్చి కొన్ని సచ్చాయి. ఇళ్లమ్మటోళ్లంతా మంగమ్మకు పిసినారితన మెక్కువ, ఎప్పుడన్న ఒక కోడిని కోసి కొడుక్కి పెడదామని ఉండదు, అవి రోగాలొచ్చి సత్తే మాతరం అయ్యో! నాకు కోసుకు తింటానికి చేతులు రాలేదంటాదంటారు. వాళ్లంటానికీ అవి సత్తానికీ సరిపోయింది!" అంది.

శ్రీను కాస్త శుభ్రంగా ఉన్న దుప్పటిని కుక్కిమంచంలో పరుచుకుని పుస్తకాలు ముందేసుకున్నాడు. తల్లి గేదెను బయటకు పట్టుకొచ్చి ఒళ్లు కడుగుతూ విపరీతంగా దగ్గుతోంది. నోటమ్మట రక్తం, కళ్లె పడుతోంది.

"ఎందుకమ్మా దగ్గుతున్నావు? ఒంట్లో బాగాలేదా?" అడిగాడు కొడుకు.

"ఏందోరా, శీనూ! ఒకటే దగ్గు .... ఆయాసం ... పై పానం పైనే పోయినట్లుంటుంది!"

"డాక్టరుకి చూపించుకోపోయావా?"

"ఏటికని వస్తాయిరా డబ్బులు? నీ చదువు కోసమే ఇప్పటికి చాలా అప్పులయ్యాయి. నా రోగానికేమొచ్చెలే గానీ, నువెట్టా సదువుతున్నావు?"

"బాగానే చదువుతున్నానమ్మా!"

"ఏం బాగో ... నీ సదువు పూర్తయి నౌకరొచ్చేదెప్పుడో ... ఆ బంజరు భూమి సాగులో కొచ్చేదెప్పుడో ... మన కట్టాలు గట్టెక్కేదెప్పుడో...!" అంది తల్లి.

పూర్తిగా చీకటిపడింది. అప్పుడొచ్చాడు తండ్రి నారాయణ. వస్తూనే మంచంలో కూలబడ్డాడు. కొడుకుని చూసి, "ఏరా అయ్యా! ఎప్పుడొచ్చావ్?" అన్నాడు ఆప్యాయంగా.

"మధ్యాహ్నం వచ్చానయ్యా!" అన్నాడు శ్రీను.

తండ్రి నారాయణ కొడుకునేదో అడగబోతుంటే భార్య అడ్డుపడి "ఎల్లి నాలుగు బుంగలు నీళ్లు తీసుకురా!" అంది భర్తని.

"నే నెల్లలేనే... ఒళ్లంతా నొప్పులుగా ఉంది!"

"ఉండదూ మరి! ఆ దిక్కుమాలిన పొలానికి చీకటిముఖాన బోయి రెక్కలిరగదీసుకుని ఇప్పుడొస్తివి!" అంది భార్య.

"అట్టా గనకే! ఆ పొలమే రేపు మనకి నాలుగు మెతుకు లెట్టేది!"

"ఎట్టుద్ది ... ఎట్టుద్ది! ఒకసారే గోతిలో




నాయుడు దంపతుల కూతురు సౌమ్య ఇంటర్మీడియెట్ చివరి సంవత్సరం చదువుతోంది. చదువుల్లో సౌమ్య ఫస్ట్. అల్లరిలోనూ ఆమె ముందే ఉంటుంది. ఎలాంటి కుర్రవాడికైనా సరే ఇట్టే సమాధానం చెప్పగల దిట్ట సౌమ్య. ఈ ఫొటో చూస్తుంటే సౌమ్య ధాటికి మగపిల్ల లందరూ తారెత్తుతున్నట్టుంది. హాయిగా, సరదాగా, నవ్వుతూ నవ్విస్తూ జీవితాన్ని లాగించేయాలనే స్వభావం సౌమ్యది. అన్నట్టు సౌమ్యకు సినిమానటుడు సంజయ్‌దత్ అంటే వల్లమాలిన అభిమానం. సౌమ్య స్నేహితుడు, కాబోయే భర్త శ్రీనాథ్‌కు క్రికెట్ అంటే ఇష్టం. నేను క్రికెట్ ఆడతానని శ్రీనాథ్ అంటుంటే....కాదు; సంజయ్ సినిమా చూడాలని సౌమ్య పట్టుపడుతోంది.

మరిన్ని వివరాలు మూడవఫొటోతో....

ఎట్టుద్ది! ఎల్లు, ఎల్లి, నాలుగు బుంగలు తీసుకురా! ఇంట్లో సుక్క లేవు!"

"నేను తేలేనే!"

"మరి ఎవరు తెత్తారు?"

"నేను తెస్తాలేమ్మా! అయ్యను తెమ్మనకు!" అంటూ శీను నీళ్లకెళ్లబోతుంటే తండ్రి అడ్డుబోయి "నువ్వేం తెత్తావులేరా అయ్యా! చదువుకున్నోడివి!" అంటూ బుంగా బక్కెన తీసుకుని నీళ్లకెళ్లాడు నారాయణ.

ఆ రోజు రాత్రి గేదెకు బరువుగా ఉండడంతో పక్క ఊరు వెళ్లాడు నారాయణ వైద్యుడు కోసమని. గాలితో వాన మొదలైంది. "నీకు తోడు నే వస్తానయ్యా!" అన్నాడు శ్రీను తండ్రి వెళ్లబోతుంటే.

"వద్దులేరా అయ్యా! దారి సరి లేదు. వానలో తడిస్తే జలుబు చేత్తది!" అని ఒక్కడే వెళ్లాడు.

ముసుగుదన్ని నిద్రకు ఉపక్రమించాడు శీను.

దూడ అడ్డం తిరిగింది, బతకడం కష్టమన్నాడు డాక్టరొచ్చి. పై ప్రాణాలు పైనే పోయినట్లయింది భార్యా భర్తలకి. ఆ రాత్రి మంగమ్మ అనేక దేవతలకి మొక్కుకుంది. మారెమ్మకు కోడి పుంజునిస్తానంది. మాలక్ష్మమ్మకు చద్ది పెడతానంది. ఏమైతే నేం, గేదె చల్లగా బయటపడింది. పెయ్యదూడ పుట్టింది. భార్యాభర్తల ఆనందానికి అవధులు లేవు. రాత్రంతా జాగారం చేయుటం వలన పొలం వెళ్లలేకపోయాడు నారాయణ. ముసురుకుంటున్న మేఘాలను చీల్చుకురావటానికి ప్రయత్నిస్తున్నాడు బాలభానుడు.

"ఒరే శీనా ...! ఇంకా పడుకున్నావేమిటి లేలే! లేచి, మొకం కడుక్కో!" అంటున్న భార్య మాటలకు మండిపడుతూ, "వాడు లెగిసి పడేసే పాటేముంది. అక్కడ రెయ్యింబవళ్లు చదువేగా! పడుకోనీ!" అన్నాడు నారాయణ.

***

"గేదెను బేరంపెట్టా."

"గేదెను బేరంపెట్టావా? ఎందుకు?"

"అవసరమొచ్చి."

"అంత అవసరమేమొచ్చి సచ్చిందీ? బంజరు భూముల బండలను లేపటానికా?"

"ఛీ! నీయమ్మ ... నోరు తెరిస్తే పొలం సంగతెత్తుతావు, మరోసారి ఆ మాటెత్తావంటే నాలుక చీరేస్తా!" ఆవేశంగా అన్నాడు నారాయణ.

"మరి దేనికి గేదెను బేరంపెట్టింది ... సంవత్సరముబట్టి మజ్జిగ సుక్క లేక ఎంత అల్లాడుతున్నామో సూత్తానే ఉంటివి గదా! ఒక్కగా నొక్క బిడ్డ ... ఇంటికొత్తే పచ్చడి మెతుకులేసి పెడుతున్నాను. పొలన్నా అమ్ముకుంటే ... ఇంటో చిల్లరమల్లర ఖర్చులన్నా తీరుతాయనుకున్నాను. చినిగిన బట్టలతో ఒల్లు దాచుకోటానికి సిగ్గేత్తంది!" అంది మంగమ్మ.

"ఏం సేద్దాం, శీను చదువుకు డబ్బు అవసరమొచ్చింది."

మారు మాట్లాడలేదు భార్య.

***

మంగమ్మ గుమ్మం దగ్గర కూలబడి ఉంది. అప్పటిదాకా ఏడ్చిందనుకుంటూ ... కళ్లు ఎర్రగా ఉబ్బి ఉన్నాయి. నారాయణ కుక్కిమంచంలో కూర్చుని ఉన్నాడు. శీను గోడకానుకుని ఉన్నాడు. మరో నలుగురైదుగురు వ్యక్తులు ఎదురుగా ఉన్న పెద్ద బండమీద కూర్చుని ఉన్నారు.

వారిలో ఒకతను "ఏంది నారాయణా మాట్లాడవు? మా బాకీ లెట్లా తీరుత్తావు?" అన్నాడు ఆవేశంగా.

నారాయణ మాట్లాడలేదు.

ఆయనే అన్నాడు "మొన్నటిదాకా నా బిడ్డకు నౌకరొచ్చిద్ది. మీ అప్పులన్నీ తీరుత్తాను అని పెద్ద గొప్పలు పలికావు. ఇప్పుడు నీ బిడ్డకు పెద్ద నౌకరొచ్చింది. మా బాకీలు తీర్చు!"

"ఇంకేం తీరుత్తాడయ్యా! నౌకరొచ్చిన కొడుకు 'మా యయ్య జేసిన అప్పులకూ, నాకూ ఎట్టాటి సంబంధం లేద'ని, అయ్యా, అమ్మని కూడా వదులుకుని పట్నం వెళ్తుంటే ... ఇంకా ఏంబెట్టి మన అప్పులు తీర్చేది?" అన్నాడు మరొకాయన.

బాకీలవాళ్లు నారాయణను నానా మాటలూ అనసాగారు. నారాయణ నోరెత్తలేదు. దించిన తల పైకెత్తలేదు.

"చూడరా, శీనూ! మీ అయ్యను బాకీలవాళ్లు ఎట్టా మాట్లాడుతున్నారో? నీ చదువుకోసం, నీ సుఖంకోసం మా కట్టం చాలక సేసిన బాకీలావి. మా కట్టానికి రేటు కట్టొద్దురా! వాళ్లకన్నా సమాదానం సెప్పరా! మా అయ్యనేమీ అనకండి, మీ బాకీలన్నీ నేను తీరుత్తానని సెప్పరా! చూడరా ... మీ అయ్య జీవచ్ఛవంలా ఎలా ఉన్నాడో?" అంది.

శీను అసహ్యంగా మొహం తిప్పుకోబోతుంటే తల్లి అతని చేతులు పట్టుకోబోయింది. అంతలో నారాయణ వేగంగా వెళ్లి భార్యను పక్కకు లాక్కొచ్చి ఆవేశంగా "ఏటే ... ఏటే ... వాడి సేతులు పట్టుకొనేది? తల్లిదండ్రులుగా మన న్యాయం మనం చేశాం. బిడ్డగా వాడి న్యాయం వాడు సేయకపోతే వాడి పాపం వాడిదే! ఏమే .... బిడ్డల్ని నమ్ముకోవడంకంటే మట్టి గడ్డల్ని నమ్ముకోవడం మంచిదే! నువ్ బండల భూమి, పనికిరాని భూమి అన్న ఆ భూమిలోనే ఈయేడు నీళ్లు బడి నాలుగు మొక్కలు పడ్డాయే! మనల్ని ఈ బిడ్డ మోసం జేసినా, ఆ బిడ్డ మోసం జేయుడే! ఆ బిడ్డనే మనకు నాలుగు మెతుకులు పెట్టేది!" అని, బాకీలవాళ్లవైపు తిరిగి

"అయ్యలారా! నే జేసిన అప్పులు తాగటానికో, తిరగటానికో చేసిన అప్పులు కావు. కన్నబిడ్డ సదువుకోసం జేసిన అప్పులు. ఈ ఏడాది పంటల్లో మీ అప్పులన్నీ తీరుస్తాను. ఒకవేళ తీర్చలేకపోతే మీ ఇళ్లల్లో ఊడిగం జేసైనా తీరుత్తాను!" అన్నాడు.

ఏమీ మాట్లాడలేకపోయారా బాకీలవాళ్లు. నారాయణ మాటల్లో నిజముందనిపించింది. మౌనంగా వెళ్లిపోయారు.

నారాయణ భార్యతో పలుగు, పార పట్టి పొలం బయలుదేరాడు పెద్దకొడుకు కోసం...! ■

